క్లుప్తంగా

గురుకుల సీట్లు సాధించిన విద్యార్థులు

చిట్యాల: మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు గురుకుల విద్యాలయాల్లో సీట్లు సాధించారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బండ మోహన్‌రెడ్డి మంగళవారం తెలిపారు. రుద్రవరం నక్షత్ర, రుద్రవరం నిత్యశ్రీ, రుద్రవరం మోక్షిత్‌లు కట్టంగూరులోని గురుకుల పాఠశాలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను ఆ పాఠశాల ఉపాధ్యాయులు పగిడిపాటి నర్సింహ, నర్రా నరేందర్‌రెడ్డి, సలివోజు వెంకటాచారి అభినందించారు.

బీఆర్‌ఎస్‌కు 12 ఎంపీ సీట్లు రావడం ఖాయం

మర్రిగూడ : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీకి 12 సీట్లు రావడం ఖాయమని మర్రిగూడ మాజీ ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కొంతమంది మునుగోడులో బీఆర్‌ఎస్ పార్టీ ఖాళీ అవుతుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఆయన వెంట చెరుకు లింగంగౌడ్, బచ్చు రామకృష్ణ, రామిడి వెంకటరమణారెడ్డి తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత



మునుగోడు : ఆర్థికసాయం అందిస్తున్న శేఖర్

మునుగోడు: గతంలో జర్నలిస్టుగా పనిచేసిన మునుగోడు పట్టణానికి చెందిన మేడి నర్సింహ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ రాష్ట్ర నాయకుడు పట్టికోటి శేఖర్ రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశాడు. ఓ దినపత్రిక విలేకరిగా పనిచేసిన నర్సింహ పదేళ్ల క్రితం జర్నలిస్టు వృత్తిని మానుకుని కూలి పనులుచేస్తూ జీవిస్తున్నాడు. అతడి కుమారుడు మానసిక వికలాంగుడు కావడంతో వైద్య ఖర్చులకు ఇబ్బందులు పడుతుండడంతో విషయం తెలుసుకున్న శేఖర్ మంగళవారం అతడి ఇంటికి వెళ్లి ఆర్థిక సహాయం అందజేశాడు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, చెరుపల్లి వెంకటయ్య, ఈదులకంటి కైలాస్, పోగుల ప్రకాష్, జంగిలి నాగరాజు, సాగర్ల లింగస్వామి పాల్గొన్నారు.

చండూరు: మండల పరిధిలోని దుబ్బగూడం గ్రామపంచాయతీకి చెందిన కుక్కల ఓంకారం కూతురు వివాహానికి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోమటిరెడ్డి లక్ష్మి సమకూర్చిన లక్ష రూపాయల ఆర్థికసాయాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం మంగళవారం అందించారు. కార్యక్రమంలో కావలి ఆంజనేయులు పాల్గొన్నారు.

పాఠశాలల సందర్శన



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న స్పెషల్ ఆఫీసర్ శ్రవణ్‌కుమార్

చిట్యాల: చిన్నకాపర్తి, గుండ్రాంపల్లి, చిట్యాల గ్రామాల్లోని జెడ్పీ ఉన్నత పాఠశాలలను మంగళవారం అమ్మ ఆదర్శ పాఠశాలల స్పెషల్ ఆఫీసర్, జిల్లా వ్యవసాయాధికారి శ్రవణ్‌కుమార్ సందర్శించారు. ఆయా పాఠశాలల్లోని ఉపాధ్యాయులతో సమావేశమై సమస్యలను తెలుసుకున్నారు. మంచినీరు, విద్యుత్ సరఫరా, మరుగుదొడ్ల పరిస్థితిపై ఉపాధ్యాయులతో చర్చించారు. అమ్మ ఆదర్శ కమిటీ చేసిన పనుల వివరాలను పీఆర్ ఏఈతో ఫోన్‌లో మాట్లాడి పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఆయన వెంట ఏఓ గిరిబాబు ఉన్నారు.

సీపీఎంను గెలిపించాలి

చిట్యాల: భువనగిరి నియోజకవర్గ సీపీఎం ఎంపీ అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ మంగళవారం మండలంలోని తాళ్ళ వెల్లంల గ్రామంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్, నేరడ గ్రామంలో జిల్లా కమిటీ సభ్యుడు అవిశెట్టి శంకరయ్య ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఆయా గ్రామాల్లోని ఉపాధి హామీ కూలీల వద్దకు, రైతుల వద్దకు వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. నకిరేకంటి రాములు, గ్రామశాఖ కార్యదర్శి పామనగుళ్ళ దశరథ, కొమ్మనపల్లి గోపాలు, కోగూర మారయ్య, మండల కమిటీ సభ్యులు కల్లూరి కుమారస్వామి, గ్రామశాఖ కార్యదర్శి కందగట్ల గణేష్, కల్లూరి లక్ష్మయ్య, లక్ష్మయ్య, చిరబోయిన వెంకన్న పాల్గొన్నారు.

మర్రిగూడ: భువనగిరి సీపీఎం అభ్యర్థి ఎండీ.జహంగీర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ సీపీఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రచార కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నక్క సిరియాల, పల్లెటి లోకేష్, దుబ్బ ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

మెటీరియల్ పంపిణీ

నకిరేకల్ : లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక బాలికల జెడ్పీ హైస్కూల్‌కు మంగళవారం రూ.10 వేలు విలువ చేసే బీరువా, రాక్ ఇతర మెటీరియల్ అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం అరుణారాణి, క్లబ్ అధ్యక్షుడు ఉప్పల వెంకటరమణ, ప్రతినిధులు అండం వెంకటేశ్వర్లు, వరకాంతం నారాయణరెడ్డి, ఉపాధ్యాయురాలు జి.సరిత పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



నల్లగొండలో హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్న విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ కార్యకర్తలు



కట్టంగూర్ : మునుకుంట్లలో హనుమాన్ ర్యాలీ నిర్వహిస్తున్న యువకులు

నకిరేకల్ : మున్సిపాలిటీ పరిధిలోని బాబాసాహెబ్‌గూడెం ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. వేడుకల్లో ధర్మజాగరణ సమితి ప్రతినిధి బ్రహ్మదేవర రవిశంకర్, సంపత్, శంకర్, నాగరాజు, వెంకటచారి తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు

చిట్యాల: వెలిమినేడు గ్రామంలోని శ్రీ హనుమాన్ ఆలయంలో మంగళవారం హనుమాన్ విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గోలి నరేష్, బొడ్డుపల్లి శ్రీకాంత్, గోలి సాయికిరణ్, బైకాని స్వామి పాల్గొన్నారు.

కేతేపల్లి: మండలంలోని చీకటిగూడెం గ్రామంలో మంగళవారం శ్రీవీర హనుమాన్ జయంతి వేడుకలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో జాతీయ రహదారి వెంట ఉన్న శ్రీఆంజనేయ స్వామి ఆలయాన్ని కాషాయ తోరణాలు, జెండాలు కట్టి అలంకరించారు. ఆలయ



కేతేపల్లి: చీకటిగూడెం ఆలయంలో..

పురోహితులు కాటేపల్లి శ్రీనివాసశాస్త్రి ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోట ప్రభావతిపుల్లయ్య, కోట లింగయ్య, కోట సుదర్శన్, కోట రాములు, పోకలి శ్రీను, వెంబడి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్ మండలంలో..

కట్టంగూర్ : మండలంలోని మునుకుంట్ల గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకలను మంగళవారం హనుమాన్ భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామంలో యువత ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ముడుసు భిక్షపతి, గద్దగూటి అంజి, నరేష్, సాయి, ముడుసు శంకర్, జడల శివ, కృష్ణంరాజు, మహేష్, శ్రీకాంత్, శివ, ప్రకాశ్, సిద్ధు పాల్గొన్నారు.

శోభాయమానంగా హనుమాన్ విజయ యాత్ర

రామగిరి(నల్లగొండ): జిల్లా కేంద్రంలో హనుమాన్ విజయ యాత్ర మంగళవారం శోభాయమానంగా జరిగింది. భజరంగ్‌దళ్ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పూలతో అలంకరించిన వాహనంపై హనుమాన్ విగ్రహాన్ని ఉంచి పాతబస్తీ నుంచి భారీ ర్యాలీగా పట్టణంలోని పలు వీధుల్లో ఊరేగించారు. విశ్వహిందూ పరిషత్ భాగ్యనగర్ క్షేత్ర సంఘ మంత్రి గుమ్మల సత్యంజీ ర్యాలీని ప్రారంభించారు. వీటీ కాలనీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం వరకు ర్యాలీ కొనసాగింది. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి, ఆర్‌ఎస్‌ఎస్ సభ్యుడు ఇటికాల కృష్ణయ్య, భజరంగ్ దళ్ పట్టణ అధ్యక్షుడు రాయల కృష్ణయ్య, భజరంగ్‌దళ్ ప్రాంత కన్వీనర్ కన్నెబోయిన వెంకట్, ఆలంపల్లి సుధాకర్, గోలి మధుసూదన్‌రెడ్డి, ఆంజనేయ స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ మండలంలో..

మర్రిగూడ: మండల కేంద్రంతోపాటు రాజాపేటతండా, రాంరెడ్డిపల్లి, శివన్నగూడ, దామెరబీమనపల్లి గ్రామాల్లో హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. కొడాల అల్వాల్‌రెడ్డి, చెరుపల్లి శివశంకర్, జయప్రసాద్, శివ, విఘ్నేశ్వర్‌రెడ్డి, బిచ్చానాయక్, రామచంద్రం పాల్గొన్నారు.



నకిరేకల్ : బాబాసాహెబ్‌గూడెం ఆంజనేయస్వామి ఆలయంలో..



మర్రిగూడ: హనుమాన్ జయంతిలో పాల్గొన్న భక్తులు



నల్లగొండలో ర్యాలీలో పాల్గొన్న బీజేపీ ఎంపీ అభ్యర్థి సైదిరెడ్డి

నేటి నుంచి సమ్మర్ క్యాంపు

నల్లగొండ టూటౌన్: షావోలిన్ షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే ఇండియా వారి ఆధ్వర్యంలో ఈ నెల 24 నుంచి మే 24 వరకు నల్లగొండలోని దేవరకొండ రోడ్డులో గల సాందీప్ హైస్కూల్‌లో కరాటే సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు నాంపల్లి కనకారావు తెలిపారు. కరాటే, కిక్ బాక్సింగ్, నాన్‌చాక్, జుడో అండ్ ఫిట్‌నెస్‌లో శిక్షణ ఇస్తామన్నారు. వివరాలకు 9849528349, 8096627608 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

'చామల' గెలుపు ఖాయం

చండూరు : భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపు ఖాయమైందని చండూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్‌గౌడ్ అన్నారు. కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ చండూరులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ కోమటిరెడ్డి బ్రదర్స్ సహకారం.. కాంగ్రెస్ అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలు చా మల గెలుపును ఖాయం చేస్తున్నాయని అన్నారు.

కొనుగోలు కేంద్రాల పరిశీలన

చిట్యాల: మండలంలోని గుండ్రాంపల్లి, వెలిమినేడు గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గత ఆదివారం కురిసిన వర్షాలకు తడిసిన ధాన్యాన్ని మంగళవారం డీఏస్ఓ వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని సూచించారు. పీఏసీఎస్ సీఈఓలు రాజిరెడ్డి, రాజమల్లయ్య పాల్గొన్నారు.

సీపీఎం నాయకురాలు మృతి

నల్లగొండ టౌన్ : సీపీఎం సీనియర్ నాయకురాలు రుద్రాక్షి లింగమ్మ మరణం విచారకరమని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. నల్లగొండ పట్టణంలోని మూడో వార్డు ఎస్సీ కాలనీలో అనారోగ్యంతో మృతిచెందిన లింగమ్మ పార్థీవదేహంపై మంగళవారం ఆయన పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. సయ్యద్‌హాషం, పాలడుగు నాగార్జున, ఎండీ సలీం, దండెపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, రామచంద్రు, నకిరేకంటి జానయ్య, రుద్రాక్షి శ్రీనివాస్, జ్యోతిబసు, వెంకటమ్మ, యాదయ్య సుల్తాన్, ఎల్లయ్య, కిరణ్, అంజయ్య, నాగరాజు పాల్గొన్నారు.

26 నుంచి బుడుమర్లపల్లిలో విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు

కనగల్: మండల పరిధిలోని బుడుమర్లపల్లి గ్రామంలో భక్తులు, దాతలు, గ్రామస్తుల సహకారంతో సుమారుగా రూ.60 లక్షల వ్యయంతో నిర్మించిన శ్రీ సీతారామచంద్రస్వామి, భక్తాంజనేయస్వామి ఆలయ ధ్వజస్తంభ విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు ఈ నెల 26 నుంచి 28 వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు మంగళవారం ఒక ప్రకటనలో తలిపారు. ఈ నెల 25న ఆలయంలో మంగళతోరణాలు, గ్రామంలో విగ్రహాల ఊరేగింపు, ఆలయంలో పూజ కార్యక్రమాలు, 26న గణపతి పూజ, వాస్తు హోమం, పాలు, నీళ్లతో మూల విరాట్‌కు అభిషేకం, 27న భక్త జనుల జంటలతో హోమం, జ్యోతిలింగార్చన 28న సీతారామచంద్ర, లక్ష్మణ, భక్తాంజనేయ, భవాని శంకర, నవగ్రహ, ధ్వజస్తంభ శిఖర ప్రతిష్ఠాపన ఉత్సవాలను బ్రహ్మశ్రీ మహంకాళి రమేష్ శర్మ పర్యవేక్షణలో పవన్‌శర్మ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 28న ఉదయం 11గంటలకు శ్రీ సీతారామచంద్ర స్వామి శాంతి కల్యాణ మహోత్సవం కనులపండువగా నిర్వహించనున్నట్లు తెలపారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు.

మంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక

నల్లగొండ: మండల పరిధిలోని చెన్నుగూడెం, దమ్మన్నగూడెం గ్రామాల బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన 20 కుటుంబాలు మంగళవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమక్షంలో నల్లగొండలోని క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, ఎంపీటీసీ జాకిర తాజాయుద్దీన్, మర్రి సైదులు, సతీష్, పుట్ట రాకేష్, కొండల్, శ్రీను, దుబ్బాక ప్రవీణ్, కిషన్, శంకర్, ఈర్ల స్వామి, ఆరెళ్ళ సైదులు, నక్క నరసింహ, ఈర్ల నరేష్, కే.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఉప సర్పంచ్ కాంగ్రెస్‌లో చేరిక

రామగిరి(నల్లగొండ): తిప్పర్తి మండలం రాయినిగూడెం మాజీ ఉప సర్పంచ్ బొంత రాములు మంగళవారం నల్లగొండలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనతోపాటు ఖమ్మంపాటి వెంకన్న పార్టీలో చేరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పాశం రాంరెడ్డి, జూకూరి రమేష్, పీఏసీఎస్ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, ఎంపీటీసీ ముత్తినేని నాగేశ్వరరావుఅనూష, ముత్తినేని శ్యాంసుందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాడాల జానయ్య, పల్లపు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండ : పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

మంత్రికి వినతి

చిట్యాల: మండలంలోని చిన్నకాపర్తి, బోయగుబ్బ, ఆరెగూడెం గ్రామాల్లోని చెరువులను పిలాయిపల్లి కాల్వ నీటితో నింపాలని కోరుతూ మంగళవారం చిన్నకాపర్తి గ్రామంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి కాంగ్రెస్ నాయకుడు కంచర్ల వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. దీంతో మంత్రి సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో ఆ గ్రామాల రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు పాటుపడాలి

- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్

శాలిగౌరారం: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు పార్టీకి చెందిన ప్రతిఒక్కరూ నిరంతరం పాటుపడాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శాలిగౌరారం మండలంలోని తిరుమలరాయునిగూడెంకు చెందిన బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు 100 మంది మంగళవారం తిరుమలగిరి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మందుల సామేల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే సామేల్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్, తిరుమలరాయునిగూడెం గ్రామశాఖ అధ్యక్షుడు కర్నాటి కృష్ణ, పెంబెల్ల శ్రీను, పడాల రమేశ్, గందసిరి నాగరాజు, పెండెల వినయ్, బండ సతీష్‌లు పాల్గొన్నారు. కాంగ్రెస్‌లో చేరినవారిలో బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పడాల సత్తయ్య, యూత్ అధ్యక్షుడు వాడపల్లి శంకర్, పార్టీ కార్యదర్శి బొల్లెపల్లి సైదులు, మాజీ ఎంపీటీసీ వడ్లకొండ భిక్షం, మత్స్యసంఘం డైరెక్టర్లు గందసిరి రామ్మూర్తి, వాడపల్లి లింగయ్య, చింతకాయల అంజయ్య, నాయకులు వీరయ్య, వడ్లకొండ వెంకన్న, నోముల లింగయ్య, సత్తయ్య, రామకృష్ణ, ఉపేందర్, సురేశ్, ఉపేందర్ ఉన్నారు.



మాట్లాడుతున్న తుంగతుర్తి ఎమ్మెల్యే సామేల్

బీఆర్‌ఎస్ పార్టీతోనే సామాజిక న్యాయం

- మునుగోడు మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

మునుగోడు: బీఆర్‌ఎస్ పార్టీతోనే సామాజిక న్యాయం అమలవుతుందని, అందుకు నిదర్శనం రాష్ట్రంలోని 17 పార్లమెంట్ స్థానాల్లో బీసీలకు 6 స్థానాలు కేటాయించడమేనని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మునుగోడులో జరిగిన బీఆర్‌ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మూడో స్థానంలో ఉంటుందన్నారు. నిజమైన ఏ ఒక్క బీఆర్‌ఎస్ కార్యకర్త పార్టీని వీడడం లేదని, గతంలో ఇతర పార్టీల నుంచి వచ్చిన వారే పార్టీని వీడుతున్నారన్నారు. భువనగిరిలో బీఆర్‌ఎస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జ్ గోపగోని వెంకటరమణగౌడ్, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పగిళ్ల సతీష్, పోలగోని సైదులు, ఈద శరత్‌బాబు, యడవల్లి సురేష్, ఏరుకొండ శ్రీనివాస్, జక్కలి లోకేష్ యాదవ్, మారగోని అంజయ్య, మేకల శ్రీనివాస్‌రెడ్డి, ఐతగోని విజయ్, జంగిలి సాంగయ్య, దుబ్బ రాజశేఖర్, బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

బీజేపీ అభ్యర్థిని గెలిపించాలి

కేతేపల్లి: భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని కోరుతూ బీజేపీ నాయకులు మంగళవారం కేతేపల్లిలో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. మోదీని మరోసారి ప్రధానిని చేయాలని కోరారు. కార్యక్రమంలో తాడోజు నర్సింహాచారి, శేఖర్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసేందుకు మోదీ కుట్ర'

నకిరేకల్ : ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసేందుకు మోదీ ప్రభుత్వం కుట్ర పన్నుతోందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి.నాగయ్య ఆరోపించారు. మంగళపల్లి గ్రామంలో మంగళవారం ఉపాధి హామీ కూలీలతో ఆయన మాట్లాడారు. రైతు సంఘం రాష్ట్ర మహిళా కన్వీనర్ కందాల ప్రమీల, మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, సీపీఎం మండల కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్, నాయకులు బక్కయ్య, కొప్పుల అంజయ్య, ఎల్లయ్య, యేసు, అంతటి వెంకటయ్య పాల్గొన్నారు.

పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం

నల్లగొండ: విద్యాసంవత్సరం ముగింపు సందర్భంగా మంగళవారం నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలోని కతాల్‌గూడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రులు–ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. విద్యార్థుల ప్రగతిని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు వివరించారు. అనంతరం విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులను అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు తరాల పరమేశ్‌యాదవ్, ఉపాధ్యాయులు చాంద్ బీ, పాలబిందెల రాజశేఖర్, ఆరోగ్యమ్మ పాల్గొన్నారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న ఆర్డీఓ సుబ్రహ్మణ్యం

చండూరు: ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని చండూరు ఆర్డీఓ సుబ్రహ్మణ్యం కోరారు. మంగళవారం స్థానిక మహిళా సమాఖ్య కార్యాలయంలో సంఘబంధం అధ్యక్షులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడుతూ ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. సీ విజిల్ యాప్ ఉపయోగించుకుని ఎన్నికల్లో జరిగే అవినీతిని అడ్డుకోవాలన్నారు. సంఘం సభ్యులు గ్రామస్థాయిలో ఓటర్లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ దశరథ, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దారు దీపక్, స్వీప్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎస్ రామలింగయ్య, ఏపీఎం పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రచార రథానికి పూజలు

కనగల్: మండల పరిధిలోని జి యడవల్లి మైసమ్మ అలయం వద్ద కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి ప్రచార రథానికి కేవీఆర్ సోషల్ మీడియ అధ్యక్షుడు పోలె విజయ్‌కుమార్ మంగళవారం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ ఎంపీ అభ్యర్థి రఘువీర్‌కు భారీ మెజార్టీ రావాలని ప్రత్యేక పూజలు చేసినట్లు తెలిపారు. ఆయన వెంట కారింగు వెంకటేశం, భిక్షం తదితరులు ఉన్నారు.



పూజలు చేస్తున్న పోలె విజయ్‌కుమార్

అరకొర పశువైద్య సేవలతో అవస్థలు

- వేధిస్తున్న సిబ్బంది కొరత
- సక్రమంగా సరఫరా కాని మందులు
- వైద్యం అందక మృత్యువాత పడుతున్న పశువులు

చిట్యాల: పాడి పశువులతోపాటు ఇతర జీవాలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు గ్రామాల్లో పశు వైద్యశాలలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అయితే జీవాల అవసరాలకు అనుగుణంగా పశు వైద్యశాలలకు మందులు సరఫరా లేకపోవడం, వైద్య సిబ్బంది కొరత కారణంగా పాడి రైతులకు, గొర్రెల, మేకల పెంపకందారులకు ఇబ్బందిగా మారింది. చిట్యాల మండలంలోని పలు పశు వైద్యశాలల్లో సరిపడా మందులు లేకపోవడం, వైద్యుల కొరతతో జీవాలు, పశువులు మృత్యువాత పడుతున్నాయి.

సరఫరా కాని మందులు..

మండలంలోని ఉరుమడ్ల, చిట్యాల గ్రామాల్లో పశు వైద్యశాలలు ఉన్నాయి. అదేవిధంగా పెద్దకాపర్తి, వెలిమినేడు, గుండ్రాంపల్లి, ఏపూరు గ్రామాల్లో సబ్ సెంటర్లు ఉన్నాయి. సబ్ సెంటర్లలో వెటర్నరీ అసిస్టెంట్లు విధులు నిర్వర్తిస్తారు. చిట్యాల మండలవ్యాప్తంగా సుమారు 11935 పాడి పశువులు, గొర్రెలు, మేకలు 39043 ఉన్నాయి. వీటి అవసరాలకుగాను ప్రతి మూడు నెలలకోమారు పశు వైద్యశాలలకు మందులు సరఫరా కావాల్సి ఉంది. కానీ నాలుగైదు నెలలుగా పశు వైద్యశాఖ నుంచి మందులు, పలు వ్యాధులకు సంబంధించిన ఇన్‌జెక్షన్లు సరఫరా కావడం లేదు. గతంలో వచ్చిన మందులను పశు వైద్య అధికారులు సర్దుబాటు చేస్తూ వస్తున్నారు. దీంతో పశువైద్య సిబ్బంది పాడి పశువులకు, గొర్రెలకు, మేకలకు సరైన వైద్య సేవలు అందించలేకపోతున్నారు. ముఖ్యంగా పాడి పశువులు ఎదకొచ్చే మందులు, దొబ్బ వ్యాధి నివారణ, రొమ్మువాపు నివారణకు అవసరమైన మందులతోపాటుగా పలు రకాల యాంటి బయాటిక్స్ సైతం లేకపోవడంతో పాడి రైతులు ప్రైవేటు మెడికల్ స్టోర్స్‌లో కొనుగోలు చేయాల్సి వస్తోంది. సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించి పశు వైద్యశాలలకు అవసరమైన మందులు, యాంటిబయాటిక్స్ ఇన్‌జెక్షన్లను సరఫరా చేయాలని పాడి రైతులు, జీవాల పెంపకందారులు కోరుతున్నారు.



పెద్దకాపర్తిలోని పశు వైద్య శాల

సిబ్బంది లేకపోవడంతో..

చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి పశువైద్యశాలలో సరిపడా పశువైద్య సిబ్బంది లేరు. మూడేళ్లుగా ఈ పశువైద్యశాలలో ఎల్‌ఎస్‌ఏ పోస్టు ఖాళీగా ఉండగా అటెండర్ ఏడాది క్రితం పదవీ విరమణ చేశారు. ఇన్నాళ్లు పెద్దకాపర్తి ఆస్పత్రి ద్వారా చుట్టపక్కల గ్రామాల పాడి పశువులకు, జీవాలకు వైద్య సేవలు అందుబాటులో ఉండేవి. కానీ ఈ పశు వైద్యశాలలో సిబ్బంది లేకపోవడంతో పశు వైద్యసేవలు అందడం లేదు. ప్రస్తుతం చిట్యాల నుంచి వచ్చే గోపాలమిత్ర ఉదయం పూట మాత్రమే పశువులకు వైద్య సేవలు అందిస్తున్నారు. పెద్దకాపర్తి పశు వైద్యశాలకు వెంటనే సిబ్బందిని కేటాయించాలని ఆ గ్రామస్తులు, పాడి రైతులు కోరుతున్నారు. మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలోని పశు వైద్యశాలలో సైతం అటెండర్ పోస్టు కొనేళ్లుగా ఖాళీగా ఉంది. దీంతో పాడి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి పాడి పశువులకు, జీవాలకు అవసరమైన మందులు, వ్యాక్సిన్లు, ఇన్‌జెక్షన్లు సరఫరా చేయాలని, పశు వైద్యశాలలకు మౌలిక వసతులు, సిబ్బందిని నియమించాలని మండలంలోని పాడి రైతులు కోరుతున్నారు.

పశువైద్య సిబ్బందిని కేటాయించాలి



పెద్దకాపర్తి గ్రామంలో కొన్నేళ్ల క్రితం పశు వైద్యశాల ఏర్పాటు చేశారు. రెండేళ్లుగా ఈ వైద్యశాల ద్వారా పశువులకు సరైన వైద్య సేవలు అందడం లేదు. అవసరమైన మందులు లేకపోగా ప్రస్తుతం పశువైద్య సిబ్బంది సైతం లేరు. మా గ్రామంలోని పశువైద్య శాలకు వెంటనే సిబ్బందిని కేటాయించాలి.

–చేకూరి గణేశ్, పెద్దకాపర్తి